జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 20-12-2025 పేజీలు : 8

విద్యార్థులందరికీ దంత పరీక్షలు

# పక్కాగా నిర్వహించండి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రధాన ఆస్పత్రిలో దంత వైద్య చికిత్స తీరు పరిశీలన

2 లో..





ముందస్తు అప్రమత్తతతోనే

# నష్టాన్ని నివారించవచ్చు

- ఆ దిశగా ముందు జాగ్రత్తలు చేపట్టాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

మిగతా 2లో...

ప్రశాంతంగా రామగుండం

కోల్‌మైన్ పర్యావరణ

# ప్రజాభిప్రాయ సేకరణ

రామగిరి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :
రామగుండం కోల్ మైన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్పీసీబీ) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. మంథని జెఎన్టియూహెచ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.




5 లో..

అభివృద్ధి మాటున ఎమ్మెల్యే

# అవినీతి దందాలు



- ప్రశ్నిస్తే దాడులు -కమిషన్ల కోసమే పవర్ ప్లాంట్ ఏర్పాటు
- బిఆర్ఎస్ నాయకులు హరీష్ రెడ్డి

గోదావరిఖని , డిసెంబర్ 19(ప్రజా జ్యోతి): రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధి పేరుతో అవినీతి దందాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రశ్నించే వారిపై దాడులకు దిగడం,ప్రజా సమస్యలను పక్కన పెట్టి కమిషన్ల కోసమే నిర్ణయాలుతీసుకోవడం ఎమ్మెల్యేపాలనకు నిదర్శనమన్నారు.రామగుండం నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న పవర్ ప్లాంట్ పూర్తిగా కమిషన్ల కోసమేనని ఆరోపించారు.

మిగతా 8లో...

# విద్యార్థులందరికీ దంత పరీక్షలు పక్కాగా నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రధాన ఆస్పత్రిలో దంత వైద్య చికిత్స తీరు పరిశీలన**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఏ ఒక్క విద్యార్థిదంతసమస్యలతోబాధపడకుండాచూడాలనివైద్యాధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి విద్యార్థులందరికీ దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మంకమ్మ తోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యులు దంత వైద్య చికిత్స నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నుంచి వైద్య చికిత్స తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దంత వైద్యులు చేస్తున్న పరీక్షలను పర్యవేక్షించి విద్యార్థులతోనూ మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందిస్తున్నదంతవైద్యసేవలనువిద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో దంత వైద్యులు ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తూ విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో దాదాపు వైద్యుల బృందం 12 వేల మంది విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నామని, ఇందులో దంత సమస్యలతో బాధపడుతున్న వారిని 1500 మందిని గుర్తించినట్లు తెలిపారు. ఈనెల 23 వరకు మొదటి విడత క్యాంపులను పూర్తిచేయాలని ఆదేశించారు. జనవరి ఫస్ట్ నుంచి రెండో విడత పరీక్షల నిర్వహణ ప్రారంభించాలని



సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత దంత వైద్య శిబిరాలను వైద్యులు నిర్వహిస్తున్నారని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రభుత్వ ఆసుపత్రులకు దీటుగా వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. దంత వైద్య పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్న వైద్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జి వీరారెడ్డి, ఆర్ఎంవో నవీనా వైద్యులు రవి ప్రవీణ్, రణధీర్, ప్రవీణ్, రాజిరెడ్డి, మంగ, శరత్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ హ్యాండ్ బాల్ ఎంపికలు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 19( ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్ బాల్ ఎంపికలు జరిగాయి. మార్చ్ 17 నుండి 21 వరకు వి ఐ టి, వెల్లూర్ లో పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మునావర్ మాట్లాడుతూ అంతర విశ్వవిద్యాలయ పోటీలు ప్రతిష్టాత్మకమైనవని, వీటిలో బహుమతులు గెలుచుకుంటే పేరు ప్రఖ్యాతులు పెరుగుతాయని విశ్వవిద్యాలయ పరిధిలోని క్రీడాకారులు తమ శక్తి మేరకు శ్రమించి పోటీలలో ప్రతిభ చాటి విశ్వవిద్యాలయానికి పేరును తీసుకురావాలని విద్యార్థులకు




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా.క ృష?కుమార్, పిడి విజయకుమార్, డా. మనోజ్ కుమార్ వివిధ కళాశాలల వ్యాయామ అధికారులు హ్యాండ్ బాల్ కోచ్ లు వెంకటేష్, శ్రీనాథ్, అమరేందర్ వివిధ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ముందస్తు అప్రమత్తతతోనే నష్టాన్ని నివారించవచ్చు

**-ఆ దిశగా ముందు జాగ్రత్తలు చేపట్టాలి-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 19( ప్రజాజ్యోతి):** ముందస్తు అప్రమత్తత ద్వారా మాత్రమే విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృష?రావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రక ృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల సమయంలో తీసుకువాల్సిన చర్యలపై సిఎస్ రామక ృష? రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు తగ్గించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని స్పష్టంచేశారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని సూచించారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు,







రోడ్ల స్థితి వంటి అంశాలపై వాస్తవ సమాచారం ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు సేవలకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు ద్వారా సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బ ృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బ ృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌లు వీరే

**కోనరావుపేట:డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):** మండలంలోని28గ్రామపంచాయతీలకు ఉపసర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఇటీవల మొదటి విడుత పంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. అయితే వార్డు సభ్యులంతా కలిసి ఉపసర్పంచ్‌లు ఎన్నుకున్నారు.

| క్రసం | గ్రామం | ఉపసర్పంచ్ |
|---|---|---|
| 1. | మామిడిపల్లి | కులేరు పవిత్ర |
| 2. | నిజామాబాద్ | లంబ రాజు |
| 3. | గోవిందరావుపేట తండా | లావుద్య శ్రీనివాస్ |
| 4. | వట్టిమల్ల | గంగారామ్ సంపత్ |
| 5. | గొల్లపల్లి(వట్టిమల్ల) | బండ గణేష్ |
| 6. | కమ్మరిపేట తండా | మాలోతు లక్ష్మి |
| 7. | భూక్యరెడ్డి తండా | లకావత్ రాజు |
| 8. | మరిమడ్ల | అక్కనపల్లి శేఖర్ |
| 9. | అజ్మీరా తండా | అజ్మీరా కిషన్ |
| 10. | ఊరుతండా | అజ్మీరా జెబ్బర్ |
| 11. | నిమ్మపల్లి | మానుక సత్యం |
| 12. | కొండాపూర్ | పుంద్ర రాజిరెడ్డి |
| 13. | వేంకట్రావుపేట | బుట్ట వంశీ |
| 14. | కోనరావుపేట | జింక రేవతి |
| 15. | ఏగ్లాస్పూర్ | నామ వసంత |
| 16. | శివంగాళపల్లి | పుట్ట లావణ్య |
| 17. | మల్కపేట | కట్ల బీరయ్య |
| 18. | ధర్మారం | వెలిశాల శ్రీనివాస్ |
| 19. | మర్తనపేట | బోనాల పునీత్ |
| 20. | రాజన్నగొల్లపల్లె | ఏషా ప్రవళిక |
| 21. | కొలనూర్ | బిట్ల బాబు |
| 22. | రామన్నపేట | కొలనూర్ రాంరెడ్డి |
| 23. | నాగారం | కాయితోజు కీర్తన |
| 24. | పల్లిమక్త | వాసంపెల్లి శ్రీనివాస్ |
| 25. | సుద్దాల | శ్రీరామోజు సాయి |
| 26. | మంగళ్లపల్లి | బాదినేని మురళి |
| 27. | కనగర్తి | వంగపల్లి శేఖర్ |
| 28. | బావుసాయిపేట | తిక్కల నవీన్ |

# జిల్లెల సర్పంచ్ కు ఘన సన్మానం

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 19( ప్రజాజ్యోతి):**జిల్లెల గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన దుబ్బాక రజిత రమేష్‌లను శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులు జంగలపెల్లి కుమార్,కెమసారం తిరుపతి,బిజిగిరి నవీన్ కుమార్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక రమేష్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తోపాటు బీసీ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని జిల్లెలగ్రామానికిచేసినసేవలనుగుర్తించిసర్పంచిగాగెలిపించినగ్రామప్రజలకుకృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న రోజుల్లో ప్రజలకు సేవ చేసి మారేని ఉన్నత పదవులు రావాల్సిందిగా కోరారు.



# అనారోగ్యంతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి

**- మృతునికి కుటుంబాన్ని పరామర్శించిన వొడితల ప్రణవ్**

**హుజురాబాద్, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి :**పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్ర శ్రీనివాస్ (55) అనారోగ్యంతో గురువారం రాత్రి మ ృతి చెందారు. మ ృతుడు శ్రీనివాస్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. గురువారం రాత్రి ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మ ృతి చెందాడు. ఆయన సుమారు 20 యేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షునిగా, 29వ వార్డు అధ్యక్షునిగా పని చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మ ృతి చెందిన విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ మ ృతదేహాన్ని సందర్శించి, మ ృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## ఎమ్మెల్యే మాజీ ఎంపీపీ నీ సన్మానించిన సర్పంచ్ శైలజ

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 20( ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామ సర్పంచ్ విజయం సాధించిన శైలజ సదానందం ఉ వార్డు సభ్యులు బండ మల్లారెడ్డి పుల్లూరి అశ్విత సాగర్ లు కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తన



స్వగ్రామంలో గల శివపల్లెలో కలిసి శాలువా పూలమాలలతో శుక్రవారం రోజునఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వారిని ఆశీర్వదించి గ్రామ అభివృద్ధికి తమ వంతు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు.

## సర్పంచుల పాత్ర కీలకం

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ డిసెంబర్ 19 ( ప్రజాజ్యోతి ):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ సర్పంచ్ (స్వతంత్ర) కొంకటి రవితోపాటు వార్డు సభ్యులు గాజుల మహేందర్, కుక్కల రాజమ్మ, రెడ్డి భారతి, మాతంగి వేణు తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి విషయంలో సర్పంచులు భేషజాలకు పోకుండా వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరికల ద్వారా వారంతా కాంగ్రెస్ కుటుంబంలో సభ్యులు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. నూతన సర్పంచులు గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులోముందుండాలన్నారుఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జట్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు కుర్ర ఓదెలు, గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి, గట్టు తిరుపతి, బండారు తిరుపతి, గొట్టె మధు, మధుకర్, గాజుల మహేశ్, రాయిని రమేశ్, జనగాం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల 50 వేల విలువ గల 3 ఎల్వోసిలు మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**వేములవాడ, డిసెంబర్, 19: ప్రజాజ్యోతిః** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురు కి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం ఆర్థికసహాయంగా వెంటనే వైద్యఖర్చులు డబ్బులను మంజూరు చేపించారు.ఎల్ఓసి లబ్ధిదారులు వీరే.రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన పుట్ట దేవయ్య కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేలు,జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పెగ్గర్ల గ్రామానికి చెందిన కొండెట్టి సత్తమ్మ కు 1 లక్షల 50 వేలు,బొమ్మెన గ్రామానికి చెందిన గొల్లపల్లి నవీన్ కు 1 లక్ష 50 వేలు రూపాయలు మంజూరి చేయించారు. కాగ అత్యవసర చికిత్స నిమిత్తం డబ్బులు మంజూరు చేపించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

### రూ.2 వేల జరిమానా విధించిన పెద్దపల్లి జిల్లా కోర్టు

**సుల్తానాబాద్ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):** అక్రమ సంబంధాల అనుమానంతో స్నేహితుడినే హత్య చేసిన ఘటనలో నిందితులకు జీవితకాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామానికి చెందిన ఇద్దరు నిందితులు హత్య నేరం చేసినట్లు రుజువు కావడంతో ప్రతి ఒక్కరికి జీవిత ఖైదుతో పాటు రూ.2,000 జరిమానా విధించింది.

**నిందితుల వివరాలు:**

ఏ1. కురిక్యాల రమేష్ (30), పద్మశాలి, కనుకుల గ్రామానికి చెందినవాడు.ఏ2. కొమ్మిడి శ్రీనివాస్ (30), కమ్మరి, కనుకుల గ్రామానికి చెందినవాడు.**కేసు నేపథ్యం:**కనుకుల గ్రామానికి చెందిన సుల్తానా బేగం తన కుమారుడు మహమ్మద్ షఫీ హత్యకు గురయ్యాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. షఫీ, నిందితుడు రమేష్ ఇద్దరూ సన్నిహిత మిత్రులు. అయితే షఫీ తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో రమేష్ అతనిపై పగ పెంచుకున్నాడు.ఈ క్రమంలో తన స్నేహితుడు శ్రీనివాస్ సహకారంతో షఫీని హత్య చేయాలని నిందితులు పథకం వేశారు. 2018 జూలై 17న షఫీని మద్యం తాగుదామని చెప్పి బైక్‌పై తీసుకెళ్లి, తొగరాయి గ్రామ శివారులోని మానేరు వాగు ఒడ్డుకు తీసుకువెళ్లారు. అక్కడ మద్యం మత్తులో ఉన్న షఫీ తల బండకు కొట్టి, గొంతు నులిమి హత్య చేసి శవాన్ని వాగులో పాతిపెట్టారు.**దర్యాప్తు, విచారణ:**ఈ ఘటనపై అప్పటి సుల్తానాబాద్ ఎస్సై కె. రాజేష్ కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ ఏ. రాములు దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం సీఐ జి. మహేందర్ రెడ్డి పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి నిందితులపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు.పెద్దపల్లి జిల్లా కోర్టులో కేసు విచారణ జరగగా, ఇరు పక్షాల వాదనలు విన్న గౌరవ న్యాయమూర్తి కె. సునీత నిందితులు నేరం చేసినట్లు రుజువైన నేపథ్యంలో జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ప్రాసిక్యూషన్ కీలక పాత్రఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ దొంకెన రవి సాక్షులను సమర్థవంతంగా ప్రవేశపెట్టి, బలమైన వాదనలు వినిపించడంతో నేరం రుజువుకావడంలో కీలక పాత్ర పోషించారు.**పోలీసు బృందానికి అభినందనలు:**సాక్షుల హాజరుకు సహకరించిన సుల్తానాబాద్ సీఐ జి. సుబ్బారెడ్డి, ఎస్సై పి. చంద్రకుమార్, కోర్ట్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ 204, లియాజన్ ఆఫీసర్ పి. కోటేశ్వర రావు (%ంజ%-2465) లను పెద్దపల్లి డీసీపీ బి. రాం రెడ్డి, ఏసీపీ జి. కృష? పర్యవేక్షణలో సమన్వయం చేశారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపీఎస్ (డీఐజీ) ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృషారెడ్డి



**చొప్పదండి, డిసెంబర్ 19(ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నడుస్తున్న ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అద్భుతమైన వైద్య సేవలను అందిస్తున్నాయని, సామాన్య ప్రజలు ప్రసూతి సేవల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ వైద్యశాలలను ఆశ్రయించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృషా?రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన రాగంపేట గ్రామ వార్డు సభ్యురాలు, యువ న్యాయవాది, గసికంటి సోనియా-కుమార్ దంపతులను ఆయన సందర్శించి అభినందించారు. డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి అద్భుతమైన జానపద పాటలు రాసిన సోనియా ప్రభుత్వ వైద్యంపై భరోసాతో, ప్రభుత్వ ఆసుపత్రుల నాణ్యమైన ప్రసూతి సేవలను సమాజంలో ప్రచారం కల్పించడానికి ఇక్కడ బాబుకు జన్మనివ్వడం సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు సైతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకుంటూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నారని, అదే బాటలో విద్యావంతులు, యువత సామాన్యులను ప్రోత్సహించాలని కోరారు.గత ఆరేళ్లలో చొప్పదండి, కరీంనగర్ , హుజురాబాద్ సహా జిల్లాలోని వివిధ ప్రధాన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిఎస్ఆర్ తదితర నిధులు ద్వారా రూ. 15 కోట్ల విలువ చేసే వివిధ పరికరాలు, అంబులెన్సులు బెడ్లు, కిట్లు అందజేశారని, కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల ద్వారా కోట్లాది రూపాయల నిధులు జిల్లా ఆరోగ్యశాఖకు రావడం ఆనందకరమని, జిల్లాలోని వివిధ పరిశ్రమలు దాతలు, నాయకులు కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదర్శంగా ఇదే బాటలో నడుస్తూ ఆసుపత్రులకు సహాయం చేయాలని కృషా?రెడ్డి కోరారు.అనంతరం గుమ్లాపూర్ ఆరోగ్య కేంద్రంలో నిరంతరం శ్రమిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను, సిబ్బందిని ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. 24 గంటల పాటు గైనకాలజిస్టులు, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి సంకోచం లేకుండా ప్రజలు చొప్పదండి లేదా గుమ్లాపూర్ కేంద్రాలకు రావాలని ఈ సందర్భంగా వైద్యురాలు అరుణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్, నాయకులు రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, ఉడుత రాము, గసికంటి విశేష్ , ఆస్పత్రి సిబ్బంది శోభ, రమ్యశ్రీ, రాజేశ్వరి, శారద, కొమురమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెరిక కుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బత్తుల రమేష్



**రామగిరి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** గత 15 సంవత్సరాలుగా పెరిక సంఘం కోసం నిరంతరం సేవలందిస్తూ, కుల సంక్షేమం, అభివృద్ధి దిశగా కృషి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం కీలక నిర?యం తీసుకుంది. తన సేవలను గుర్తించి, ఆయన్ను తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినట్లు సంఘం ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కరుసు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర అధ్యక్షులు యర్రం శెట్టి ముత్తయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రె సురేందర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోవిందుల ఆనంద్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, భవిష్యత్తులో మరింత బాధ్యతతో పని చేస్తానని స్పష్టం చేశారు. పెరిక కులానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వ స్థాయిలో తీసుకెళ్లడం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా కుల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ నియామకం పెరిక కుల సంఘంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో సంఘ కార్యకలాపాలు మరింత విస్తృతంగా సాగుతాయని సంఘ నాయకులు అభిప్రాయపడ్డారు.

# గెలిచినా ఓడినా ప్రజలకు అందుబాటులో ఉండాలి

**తిమ్మాపూర్ బీజేపీ మండల ఎన్నికల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి**

**తిమ్మాపూర్ డిసెంబర్ 19 ( ప్రజాజ్యోతి ):** స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలిచిన వారైనా, ఓడిపోయిన వారైనా ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానిక సంస్థల బీజేపీ మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అధ్యక్షతన శుక్రవారం కొత్తపల్లి లో సమీక్ష నిర్వహించారు.రాంహన్మాన్ నగర్ సర్పంచ్ గా పిస్క సౌజన్య కిషోర్, ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ఉప్పులేటి ప్రవీణ్, గుంటుక లత, వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, గొల్లపల్లి వార్డు సభ్యులు మారం శివాణి, పోరండ్ల వార్డు సభ్యులు నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, మల్లాపూర్ వార్డు సభ్యులు తాళ్లపల్లి నందకిశోర్, గొల్లన అనిల్, బాలయ్యపల్లి వార్డు సభ్యులు జాడి రాజు లకు మండల పార్టీ పక్షాన శాలువాలతో సన్మానం చేసారు.ఓటమిపాలైన వారి కష్ట సుఖాలు తెలుసుకొని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కలిపించినట్లు మండల అధ్యక్షులు తెలిపారు. ప్రతీ గ్రామం లోని బూత్ ల వారిగా పార్టీ ని పటిష్టం



చేసుకొని ఓటు ను పొందాలని అన్నారు. ప్రతీ గ్రామం లో జరిగే అభివ ృద్ధి నిధులన్నీ కేంద్రం లోని ప్రధాని నరేంద్ర మోదీ ఇస్తున్నవేనని వాటిని అత్యధికంగా తీసుకురావడానికి స్థానిక ఎంపీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా నాయకులు వేల్పుల రవీందర్,కొయ్యడ శ్రీనివాస్,బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓదయ్య, రామిడి మహేందర్ రెడ్డి, తక్కిటి దేవేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్టీలు మారకుంటే బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకండి

**- ఎమ్మెల్యేలకు సవాల్ విసిరిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్**

**హుజురాబాద్, డిసెంబర్ 19, ప్రజా జ్యోతి :** బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది కాంగ్రెస్ లోకి చేరిన పదిమంది ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో చేరలేదని ప్రగల్భాలు పలుకుతున్నారని, వాస్తవంగా ఎమ్మెల్యేలు పార్టీ మారకుంటే ఈనెల 21న జరిగే బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకావాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచి వేరే పార్టీకి పోయిన ఎమ్మెల్యేలను ఉద్దేశించి శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండ శ్రీనివాస్ మాట్లాడుతూ. గెలిపించిన ప్రజలను మోసం చేస్తూ పార్టీ మారి ఇప్పుడు చర్యలు తీసుకునే సమయానికి తము పార్టీలు మారలేదంటూ దొంగ మాటలు మాట్లాడుతున్నారని



అన్నారు. నిజంగా పార్టీ మారితే దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గెలవాలని ఆయన సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని రకాల పదవులు పొంది కష్టకాలంలో పార్టీని వదిలి పోవడం సిగ్గుచేటని హెద్దేవ చేశాడు. ఇప్పటికైనా పార్టీ నుంచి వెళ్లిన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని చెప్పడంలో నిజాయితీ ఉంటే తప్పక బీఆర్ఎస్ సమావేశానికి హాజరుకావాలని డిమాండ్ చేశాడు. ఒకవేళ హాజరు కాకపోతే వారు పార్టీ మారిన ప్రజా ప్రతినిధులుగా మిగిలిపోతారని చెప్పారు.. పార్టీ మారిన ప్రజాప్రతినిధులు ప్రజల ముందు దోషులుగా నిలబడతారని, భవిష్యత్తులో వారికి తగిన గుణపాఠం కూడా ప్రజలు చెబుతారని హెచ్చరించారు.

# బిఆర్ఎస్వి నాయకులు భరత్ ఆధ్వర్యంలో ఘనంగా పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు




**వీణవంక, డిసెంబర్ 19( ప్రజాజ్యోతి ):** వీణవంక మండలం కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్వి నాయకులు మృదగోని భరత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, వీణవంక మండలంలోని వివిధ గ్రామాల్లోనే కాకుండా పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాల విద్యార్థుల ఉన్నత చదువులకు పరిపాటి రవీందర్ రెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందించారన్నారు.రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ ఆదర్శ నాయకుడిగా నిలిచారని తెలిపారు.భగవంతుని ఆశీస్సులతో పరిపాటి రవీందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సల్లగా ఉండాలని మనసూర్తిగా ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు యారా కుమార్, అంబాల శ్రావణ్, మిడిదొడ్డి సాయిరామ్, మిడిదొడ్డి సాయికుమార్, మిడిదొడ్డి అభిలాష్, కళ్లెపెల్లి రాకేష్, దీపక్ రెడ్డి, వినయ్, యారా అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట

**సెస్ ఏఈ దివ్య**

**కొనరావుపేట: డిసెంబర్.19(ప్రజా జ్యోతి):** విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సెస్ ఏ ఈ దివ్య అన్నారు. కోనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామంలో సెస్ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం బాట కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. పొలం బాట కార్యక్రమంలో లూజ్ లైన్లతో ఇబ్బందులు పడుతున్న రైతులకు విద్యుత్ స్తంభాల ఏర్పాటు, అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసేందుకు పొలం బట కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందుతుందా లేదా అనే అభిప్రాయాలను తెలుసుకోవడానికి రైతు పొలం బాట ఉపయోగపడుతుందన్నారు. విద్యుత్ ను ఆదా చేసేందుకు ప్రతి రైతు విద్యుత్ పంపుసెట్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని సూచించారు. సెస్ విద్యుత్ సంస్థ అభివ ృద్ధి కోసం రైతులు సకాలంలో బిల్లులు చెల్లించాలని తెలిపారు వర్షాలు పడే సమయంలో విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా రైతులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎలాంటి మరమ్మతు చర్యలు చేపట్టరాదని, సొంతంగా ప్రయోగాలు చేయరాదని సూచించారు. విద్యుత్ సమస్యలపై అందుబాటులో ఉన్న విద్యుత్ సిబ్బందికి సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలోలక్ష్మీ నగర్ సమస్యలపై ఘాటుగా గళాన్ని విప్పిన పీవీ రావు

**రామగిరి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** రామగుండం కోల్ మైన్స్‌పై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం మంథని జెఎన్టీయూహెచ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరైన ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ కాలనీ సమస్యలపై సీనియర్ జర్నలిస్ట్ పీవీ రావు అధికారుల ముందే ఘాటుగా గళం విప్పారు. కోల్ మైన్ కార్యకలాపాల కోసం పునరావాసంగా నిర్మించిన లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ (ఫేజ్%--%1) లక్ష్మీ నగర్ లో మౌలిక వసతులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివ ృద్ధి పనులు లేక మురికి కాల్వలు పొంగిపొర్లుతున్నాయని, తాగునీటి కొరత తీవ్రమైందని, చుట్టూ పెరిగిన సర్కార్ తుమ్మలతో పాములు, దోమల బెడద పెరిగి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని స్పష్టం చేశారు. సమస్యలు ఏళ్ల తరబడి పేరుకుపోతున్నా సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఓసీపీ%--%2 విస్తరణ ప్రాజెక్ట్‌తో ఏర్పడ్డ లక్ష్మీ నగర్ కాలనీని పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చేయాల్సిన బాధ్యత సింగరేణిదేలిఅని పీవీ రావు స్పష్టంగా డిమాండ్ చేశారు. ఇక మాటలతో కాదు.. కేవలం చర్యలతోనే న్యాయం చేయాలని తేల్చిచెప్పారు. గ్రామాల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు చేపడతామని రామగుండం%--%3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు హామీ ఇచ్చారు. లక్ష్మీ నగర్ ప్రజల తరఫున ధైర్యంగా, నిరభయంగా సమస్యలను లేవనెత్తిన పీవీ రావు వైఖరి సభలో ప్రత్యేక చర్చనీయాంశంగా నిలిచింది.



## ఉమ్మడి జిల్లాకు ఎంపికైన ఖో ఖో ఆటగాళ్లు.



**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సిరిసిల్లలో జరుగుతున్న ఖో ఖో సెలెక్షన్స్‌లో శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగే ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పి ఈ టి ఎస్ కె మొయియోద్దీన్ తెలిపారు. ఈ పోటీలలో భారీ ఎత్తున ఆటగాళ్లు పాల్గొనడం జరిగిందని శ్రీక ృష?వేణి టాలెంట్ స్కూల్‌లో జరుగుతున్న ఈ సెలెక్షన్స్‌లో మొత్తం 235 మంది బాలులు, 193 మంది బాలికలు పాల్గొనగా రెండు బాలల జట్లు, ఒకటి బాలికల జట్టు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు రాజన్న సిరిసిల్ల జిల్లా %ఖ్రూ ూ%. రామ్‌దాస్, శ్రీక ృష?వేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజరెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. ఎంపికైన ఆటగాళ్లు ఎర్త్వెల్ కరీంనగర్ జిల్లా టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు.

## బాలిక వివాహాలను నిర్మూలించాలి

**చొప్పదండి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి మండలం ఆర్నకొండ జెడ్ పి హెచ్ ఎస్ లో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం చైల్డ్ మ్యారేజ్ నిరోధకథకు వంద రోజుల కార్యక్రమం క్రింద విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో గంగాధర బ్లాక్ సిడిపిఓ నర్సింగా రాణి మాట్లాడుతూ ఈ బాలిక వివాహ వ్యవస్థను నిర్మూలించాలని, గ్రామంలో ఎక్కడైనా ఇలాంటివి జరిగినట్లయితే 1098కు లేదా స్థానిక అంగన్వాడీ వర్కర్లకు లేదా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షితులు మాట్లాడుతూ కలెక్టర్ చేపడుతున్నటువంటి స్నేహిత, బాలిక వివాహ నిర్మూలన కు సంబంధించిన కార్యక్రమాలు విజయవంతం చేయాలని తద్వారా సమాజం బాగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. మండల సూపర్వైజర్ సంతోషిని, ఐ.సి.పి.ఎస్ డిస్టిక్ కౌన్సిలర్ కవిత దేవి , స్నేహిత చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ ఉమాదేవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమములో బాలిక వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు.




## దేవాలయాలలో చోరి



**గంగాధర డిసెంబర్ 19:(ప్రజా జ్యోతి):**
గంగాధర మండలం గట్టుబూత్కూరు గ్రామంలోని పెద్దమ్మ దేవాలయంలో మరియు ఎల్లమ్మ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం చోరీకి పాల్పడ్డారు. పెద్దమ్మ దేవాలయంలోని ఆరు గ్రాముల బంగారు పుస్తెలు ,ఇత్తడి పళ్లెం , ఇత్తడి ప్రమిదలు ఇత్తడి హారతి దొంగలించారు వీటి విలువ సుమారుగా 20,000 రూపాయలు. ఎల్లమ్మ దేవాలయంలో ఏడు గ్రాముల బంగారు పుస్తెలు, ఒక ముక్కు పోగు, ఇత్తడి హారతి ప్లేటు, రెండు ఇత్తడి ప్రమిదలు దొంగలించరు. వీటి విలువ సుమారుగా 22 వేల వరకు ఉంటుంది. ఈ దొంగతనాలపై గంగాధర ఎస్సై వంశీకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తిమ్మాపూర్ సర్పంచికి విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సన్మానం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ లో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన అందే సుభాష్ కి విశ్వబ్రాహ్మణ సంఘం ఆవరణలో ఆత్మీయ సన్మానం చేసి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సమస్యలు పరిష్కారానికి తన వంతు సహాయ శక్తులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షుడు కాంబోజి దేవరాజ్ ,కాంభోజ రమేష్ ,శ్రీనివాస్ ,సందీప్ ,నాలపల్లె రవీందర్ ,రుద్రవరం రవి




,సత్తయ్య నేలపల్లె సతీష్ గణేష్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రామగుండం కోల్ మైన్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

**రామగిరి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి) :**
రామగుండం కోల్ మైన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్పీసీబీ) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. మంథని జెఎన్టియూహెచ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి




పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి భిక్షపతి అధ్యక్షత వహించగా, మంథని ఆర్డీఓ సురేశ్ పాల్గొన్నారు. ప్రారంభంలో రామగుండం%-%3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కోల్ మైన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన విస్తృత వివరాలను సభకు వివరించారు. ప్రాజెక్ట్ పరిధి, పర్యావరణ పరిరక్షణ చర్యలు, భవిష్యత్ ప్రణాళికలపై స్పష్టత ఇచ్చారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు, ఎన్‌జీవోలు, పర్యావరణ ప్రేమికులు తమ అభిప్రాయాలు, సూచనలు, ఆందోళనలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కోల్ మైన్ కార్యకలాపాల వల్ల కలిగే పర్యావరణ ప్రభావాలు, మౌలిక వసతులు, ఆరోగ్య సమస్యలు, తాగునీటి లభ్యత, పునరావాస కాలనీల అభివృద్ధి వంటి అంశాలపై పలువురు తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రతి వక్త అభిప్రాయాన్ని శ్రద్ధగా విని నమోదు చేయించారు. చివరగా మాట్లాడిన రామగుండం%-%3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రతిపాదనలు, సూచనలను గంభీరంగా పరిగణలోకి తీసుకుని, నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, సమీప గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం%-%1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, రామగుండం%-%2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఎన్విరాన్మెంట్ జనరల్ మేనేజర్ బి. సైదులు గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, బి.జనక్ ప్రసాద్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఇతర కార్పొరేట్ పర్యావరణ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సమీప గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా అభిప్రాయాల నమోదు జరగడంతో రామగుండం కోల్ మైన్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు.

## నేవీ లెఫ్టినెంట్ గా బావుసాయిపేట యువకుడు సన్మానించిన సర్పంచ్

**కోనరావుపేట: డిసెంబర్.19(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం బావు సాయిపేట గ్రామానికి చెందిన బైరగోని నిహాంత్ గౌడ్ నేవీ లెఫ్టినెంట్ అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా భారత అత్యుత్తమ ఉద్యోగం పొంది లెఫ్టినెంట్ అధికారిగా నియమితులైనందుకు



గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ పాషా నిహాంత్ ను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. యువత నిహాంత్ ను ఆదర్శంగా తీసుకొని ఆర్మీ ,నేవీ వంటి ఉన్నత ఉద్యోగాలు పొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌కు నేడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాక

**జమ్మికుంట, డిసెంబర్19 ( ప్రజాజ్యోతి ):**
హుజురాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నేడు రానున్నారు. శనివారం ఉదయం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారిని దర్శనం చేసుకోనున్నారు. అనంతరం నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇల్లందకుంట కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గుడి శ్రీధర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.



# ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయి


**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 19:** ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్టు పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్ , బుధవారం పేట రామాయపల్లి, కమాన్పూర్ మండలంలోని జూలపల్లి ములకలపల్లి వకీల్ పల్లి గ్రామాల సమీపంలో 4326 హెక్టార్ల విస్తీర్ణంలో 21 మిలియన్ టన్నుల ఓపెన్ కాస్ట్ బొగ్గు మైనింగ్ కొరకు రూపొందించిన డిపిఆర్ పై ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నామని అన్నారు. రాబోయే 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు కలగకుండా, రామగుండంలో నూతనంగా ఏర్పాటు అయ్యే తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేసేందుకు ఉపయోగపడేలా ఈ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పనిచేస్తుందని అన్నారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పై ప్రజలు, వివిధ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందించిన అభ్యంతరాలు సూచనలు సలహాలను నమోదు చేసి పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూ ఢిల్లీ కి నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సురేష్ ,ఈఈ పొల్యూషన్ బోర్డు భిక్షపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర సందర్భంగా భక్తుల రద్దీకి అనుగుణంగా వసతులు ఏర్పాట్లు చేయాలి : ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వేములవాడ, డిసెంబర్, 19: ప్రజాజ్యోతి :** శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో భక్తులకు మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఆర్ అండ్ బీ సీఈ, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని వివరించారు. దానికి అనుగుణంగా వసతులు కల్పించాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారు. ఆయా పనుల్లోవేగంపెంచాలనిసూచించావీడియో కాన్ఫరెన్స్ లో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వర్‌రెడ్డి, ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం కోసం కృషి చేస్తా

**హుజురాబాద్, డిసెంబర్ 19, ప్రజా జ్యోతి :** న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులలో ఉండి కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలు వెంకట రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులను కలిసి తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మన ఉమ్మడి జిల్లాకు చెందిన న్యాయవాది వామణారావు దంపతుల హత్య నడి రోడ్డు పై పట్టపగలు జరిగిన తీరు తెలిసిందేనని అంతేకాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో న్యాయవాదుల పై దాడులు జరుగుతున్నాయని అన్నారు. తనను గెలిపిస్తే న్యాయవాద రక్షణ చట్టం కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంపటి అరుణ్, ఉపాధ్యక్షులు నూతన శ్రీనివాస్, సీనియర్ వెంకటేశ్వరావు, గూడూరు సత్యనారాయణరెడ్డి, ముక్కెర రాజు, గోస్కుల శ్రీను, నల్ల భూమిరెడ్డి, శేషయ్య, ములుగురు సదయ్య, అమరేందర్ రెడ్డి, ఆడెపు లింగయ్య, కామని సమ్మయ్య, ములుగు కొండయ్య, మట్ట తిరుపతి, కోడికట్ల మురళి, మధుబాబు, మచ్చికట్ల శ్రీనివాస్, జూనియర్ న్యాయవాదులు వేంకట కుమార్, విక్రమ్, వంశీ, హరికృష్ణ,హరిహరన్, బండి రమేష్, బండి రవీందర్, ప్రభాకర్, రాజేశ్వర్ రావు, ఆకుల శ్రీనివాస్, మౌనిక, మాధవి, దివ్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# మార్గశిర బహుళ సర్వ అమావాస్య పద్మక యోగం సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు

**అమ్మ వారికి ముడుపు సమర్పణ**



**జగిత్యాల టౌన్, డిసెంబర్19,ప్రజా జ్యోతి:** జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం,శ్రీ ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 19 మార్గశిర మాసం, శుక్ల పక్షం శుక్రవారం బహుళ సర్వ అమావాస్య పద్మక యోగం లక్ష్మీదేవిజయంతి (లలితాత్రికదేవి) పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్రనామాలస్తోత్రపారాయణంచేశారు.పారాయణంఅనంతరం మాతలుఅమ్మవారికిఒడిబియ్యంసమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహూకరించారు తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వద్దగట్ట రాజన్న, వోద్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొద్నాల లత, వద్దగట్ట స్వాతి, స్రవంతి, ఉషారాణి, వాణి, త్రివేణి, సునీత, హర్షిణి, స్వాతి, నీరజ, రుచిత, సన్నిహిత, సుజాత,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో ఒకే రోజు రెండు ఇండ్లలో చోరీ



**జమ్మికుంట, డిసెంబర్19 ( ప్రజాజ్యోతి ):** సర్పంచ్ ఎన్నికలకు సొంత ఊరు వెళ్లి వచ్చే సారికి ఇంట్లో దొంగలు చోరీ జరిగిన ఘటన జమ్మికుంట లో చోటుచేసుకుంది. పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ వివరాల ప్రకారం.. కొత్తపల్లి కి చెందిన కారుకుడి దేవేందర్ కుటుంబం తో సర్పంచ్ ఎన్నికలకు స్వగ్రామం కు డిసెంబర్11న వెళ్లారు. ఈ రోజు ఇంటికి రాగ తాళం పగల గొట్టి బీరువా లో తులం బంగారం, 10 తులాల వెండి పట్టీలు, 30 వేల నగదు పోయిందన్నారు. పక్కన ఉన్న మాట్ల రవీందర్ ఇంట్లో 12 గ్రా. బంగారం 9 వేల నగదు పోయిందని పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గొల్ల పెల్లిలో విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



**ఎల్లారెడ్డిపేట మండలం డిసెంబర్ 19( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి లో శు క్రవారం రోజు జై విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది .సంఘ అధ్యక్షుడుగా మారేపు వేణుచారి, ఉపాధ్యక్షుడిగా మారెపు కిరణ్ చారి ,కోశాధికారిగా నాలపల్లి శివరామకృష్ణ చారి, సలహాదారులుగా నేలపెల్లి నరేష్ చారి ,రాజుచారి ,విశ్వనాథ బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 21న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**హుజురాబాద్, డిసెంబర్ 19, ప్రజా జ్యోతి :** ఈ నెల 21పట్టణంలోని హైస్కూల్ మైదానంలో సీనియర్ మెన్ మాడ్రన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులు ఎరబెల్లి సంపత్‌రావు తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు అధార్ కార్డు తీసుకొని వచ్చి ఎంపిక పోటీలలో పాల్గొనాలని తెలిపారు. 85 కిలోల బరువు కంటే ఎక్కువ ఉన్న వారు ఈ పోటీలకు అనర్హులని ఆయన తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో ఎంపికైన వారు ఈ నెల 26న ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య, 9989984043 నెంబర్ ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

# పివి విగ్రహ అవిష్కరణ సభ పోస్టర్ అవిష్కరణ

**హుజురాబాద్, డిసెంబర్ 19, ప్రజా జ్యోతి :** ఈ నెల 21న భారతదేశ మాజీ ప్రధాని దివంగత పివి నరసింహారావు విగ్రహ అవిష్కరణ సభ పోస్టర్‌ను పివి సేవాసమితి, లయన్స్? క్లబ్ ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య శుక్రవారం అవిష్కరించారు. పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించే విగ్రహ అవిష్కరణ సభకు పివి నరసింహారావు కుమారుడు ప్రభాకర్‌రావు హాజరవుతారని వారు తెలిపారు. పివి నరసింహారావు అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివి సేవ సమితి అధ్యక్షుడు తూము వెంకట్‌రెడ్డి, నాయకులు మనోజ్, చిలుకమారి శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, చందుపట్ల జనార్దన్, మాధవరావు, సంపత్ రావు, సందేల వెంకన్న, స్వామి, మాజీ సర్పంచ్ సుధాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు సదానందం, సుభాష్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఫౌండేషన్ ఆటో డ్రైవర్ కుటుంబానికి బియ్యం వితరణ

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఆటో డ్రైవర్ పాటి సురేందర్ పది రోజుల క్రితం దురదృష్టవశు అకాల మరణంతో అతని కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మురళి గౌడ్ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని తగిన ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# పెన్షనర్లకు ప్రభుత్వ హామీలను నెరవేర్చాలి

**-టీ.పీ.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 19,ప్రజాజ్యోతి :**
జగిత్యాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం టీ.పి.సి.ఏ.ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంలో అసోసియేషన్ కార్యాలయంలో పెన్షన్ నిబంధనలు ప్రయోజనాలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం 2024 ఏప్రిల్ 1 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి ఇంకా అందని ప్రయోజనాలు పెండింగ్ బకాయిలపై చర్చించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వెంటనే పెండింగ్ బకాయిలు క్లియర్ చేయాలని,పాత పెన్షన్ పథకపునరుద్ధరించాలని,మెరుగైన ఫీట్మెంట్ తో పీ ఆర్.సీ.మంజూరు చేయాలన్నారు. వృద్ధాప్యంలో పెన్షనర్లు పోరుబాట పట్టకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,రిటైర్డ్ జిల్లా అటవీ శాఖాధికారి పి.అశోక్ రావు,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు వేల్పుల ప్రకాష్ రావు, కె.సత్యనారాయణ,ఎమ్.డి.యాకుబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు అరిగెల విజయలక్ష్మి, బొబ్బాటి కరుణ,దిండిగాల విఠల్,జిల్లా డివిజన్,వివిధ మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.ద

# ఎరువుల కోసం రైతులకు ప్రత్యేక మొబైల్ యాప్

**జమ్మికుంట, డిసెంబర్19 ( ప్రజాజ్యోతి ):**
రైతులు యూరియాను ఇంటి నుంచే బుక్ చేసుకునేలా రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక మొబైల్ యాప్ ని ఏర్పాటు చేసినట్లు ఇల్లందకుంట వ్యవసాయ అధికారి సూర్యనారాయణ తెలిపారు ఈ నెల 20 నుంచి ఎరువుల మొబైల్ యాప్ లో బుక్ చేసుకోవాలని తెలిపారు.రైతులు యూరియాను ఏ డీలర్ నుంచైనా బుక్ చేసుకుని కొనుగోలు చేసుకోవచ్చు. యూరియా బుకింగ్ సమయంలో పాస్ బుక్ నెంబర్, తాను వేసిన పంటల రకాలు, సాగు విస్తీర్ణం యాప్ లో నమోదు చేయాలని అన్నారు.



# మేడిపల్లి మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా గుగ్గిళ్ళ రమేష్

**మేడిపల్లి మండలం, డిసెంబర్ 19,(ప్రజాజ్యోతి ప్రతినిధి)..**
రాష్ట్ర ప్రభుత్వా విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదం వినోద్ యాదవ్ ల ఆధ్వర్యంలో మండల సర్పంచ్ ,ఉప సర్పంచ్ ల ఫోరం కమిటీ ఎన్నుకున్నారు. సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కల్వకోట గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రమేష్ ,ప్రధాన కార్యదర్శి గా గుయ్య అంజన్న లుఏకాగ్రీ వంగా ఎన్నుకోబడ్డారు. ఉప సర్పంచ్ పోరంల అధ్యక్షునిగా కట్లకుంట గ్రామానికి చెందిన గడ్డం జలంధర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు,పోరుమల్ల సర్పంచ్ గుయ్య అంజన్న, వల్లంపల్లి సర్పంచ్ భూమేష్, విలయతాబాద్ సర్పంచ్ వేముల లింబాద్రి, మచపూర్ సర్పంచ్ పేటెరీ రోజా నాగరాజు, తొమ్మరావు పేట సర్పంచ్ నల్ల గంగా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 19:**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమావాస్య సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 30వ నెలకు చేరుకోవడం విశేషం.ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని దాతలు అల్లెంకి ఆంజనేయులు%-%ధనలక్ష్మి గార్ల కుటుంబ సభ్యులు, గౌరిశెట్టి భూమయ్య%-%పద్మ గార్ల కుటుంబ సభ్యుల కోరిక మేరకు నిర్వహించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులు అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.గత 29 నెలలుగా దాతల సహకారంతో ఎటువంటి విఘాతం లేకుండా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని గాయత్రి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తోడ్పాటు అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమితి సెక్రటరీ రావికంటి రాజు, ఉపాధ్యక్షులు చిట్టి మల్ల రవి, కోశాధికారి కటకం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నాగమల్ల శ్రీనివాస్‌తో పాటు సభ్యులు బొల్లం ఆంజనేయులు, గౌరిశెట్టి సాయి శివ, సంతోష్, గుండ సాయి వర్మ, పైడా విజయ్, ముస్త్యాల ప్రదీప్, భాస్కర్, బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉద్యోగుల హక్కుల అమలుపై పిఎన్బితో ఎన్సిఎస్సి సమీక్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 19:**
జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (ఎన్ సి ఎస్సి) న్యూఢిల్లీలో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా గ అధ్యక్షత వహించగా, కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, లవ్ కుష్ కుమార్ పాల్గొన్నారు. కమిషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్‌తో పాటు సీనియర్ అధికారులు సమావేశంలో హాజరయ్యారు.పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ %c% సీఈవో శ అశోక్ చంద్ర బ్యాంక్‌కు చెందిన ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తోపాటు సభ్యులు మాట్లాడుతూ, బ్యాంకింగ్ రంగంలో ఎస్సీ ఉద్యోగులకు సకాలంలో రావలసిన ప్రమోషన్లు, రోస్టర్ రిజర్వేషన్ విధానాల పకడ్బందీ అమలు, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ, సంక్షేమ పథకాల అమలు స్థితిగతులు, అలాగే ఎస్సీ ఉద్యోగులు ఖాతాదారులకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం పనితీరు వంటి అనేక కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ఆత్మస్ఫూర్తికి అనుగుణంగా సామాజిక న్యాయం, సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ రంగ సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషన్ స్పష్టం చేసింది. ఈ అంశాలపై సమగ్ర నివేదికను సమర్పించాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులను కమిషన్ ఆదేశించినట్లు సమాచారం.




# వీణవంకలో విషాదం.. పురుగుల మందు తాగి విద్యార్థి మృతి

**వీణవంక, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన పోతరాజు రామచంద్ర (14) అనే విద్యార్థి మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. మృతుడు భాస్కర్ కుమారుడు కాగా, పేరుక కులానికి చెందినవాడు. రామచంద్ర వీణవంకలోని కేరళ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నాడు.చదువుపై ఆసక్తి తక్కువగా ఉండటంతో అప్పుడప్పుడు పాఠశాలకు వెళ్లకుండా ఉండేవాడని, ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు చదువుపై శ్రద్ధ పెట్టాలని మందలించేవారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలో 19-11నెల ఉదయం రామచంద్రను, అతని అన్న పూర్ణచంద్ర వీణవంకలోని కేరళ స్కూల్‌లో డ్రాప్ చేసి వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత బాలుడికి వాంతులు రావడంతో పాఠశాల యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. వెంటనే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు రామచంద్రను జమ్మికుంటలోని దీక్షిత హాస్పిటల్‌కు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్లోని ఆర్.జి. హాస్పిటల్‌లో చేర్పించి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన రామచంద్ర, కొద్ది రోజుల తర్వాత మళ్లీ అస్వస్థతకు గురవడంతో తిరిగి కరీంనగర్లోని ఆర్.జి. హాస్పిటల్‌లో చేర్పించారు.చికిత్స పొందుతూ 19 తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో రామచంద్ర మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై మృతుని తండ్రి భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, తన కుమారుడు స్కూల్, చదువుపై ఆసక్తి లేక తనంతట తానే క్రిమిసంహారక (పురుగుల) మందు తాగి మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరిపై ఎలాంటి అనుమానాలు లేవని తెలిపారు.ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# కోరపల్లి సర్పంచ్ ఎన్నిక పై కలెక్టర్‌కు ఫిర్యాదు ప్రిసైడింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలి

## స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పల్లె రవి కుమార్





**జమ్మికుంట, డిసెంబరు19 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం కోరపల్లి సర్పంచ్ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారి ఏకపక్షంగా వ్యవహరించి తన ఓటమికి కారణం అయ్యాడని సర్పంచ్ అభ్యర్థి పల్లె రవికుమార్ కలెక్టర్ కి పిర్యాదు చేశాడు. ఎన్నికల నియమాలని పాటించకుండా తన బాల్ గుర్తుకు పడ్డ ఓట్లని చెల్లని ఓట్లగా పక్కన పడేసి 3ఓట్ల మెజార్టీ తో ప్రత్యర్థి గెలుపు కి సహకరించారని ఆరోపించారు. పోలైన ఓట్లు, చెల్లని ఓట్లు, నోటా ఓట్లు సర్పంచ్ అభ్యర్థులకు చూపకుండా పక్కన పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిసైడింగ్ అధికారిగా విధులు నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సారోత్తం రెడ్డి పెద్దపల్లి జిల్లా గుంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా కరీంనగర్ జిల్లాలో ఎలా ఎన్నికల లో విధులు నిర్వహిచారని, దీనిపై అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రిసైడింగ్ అధికారి ప్రత్యర్థి అభ్యర్థి మధుసూదన్ ఇంటి పక్కనే తన నివాసం ఉండటంతో, వ్యక్తిగత పరిచయాల ఆధారంగా పక్షపాతంగా వ్యవహరించినట్లు ఆరోపించారు. కౌంటింగ్ సమయంలో మధుసూదన్ కి అనుకూలంగా సహకరించినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియో ఫుటేజ్ ఉన్నప్పటికీ, వాటిని పరిశీలించేందుకు సిసి ఫుటేజీ కావాలని అడిగితే అధికారులు నిరాకరించారని తెలిపారు. అలాగే తనకు వచ్చిన ఓట్ల వివరాలను చూపించడానికి కూడా అధికారులు అంగీకరించలేదని, దీంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయని సర్పంచ్ అభ్యర్థి రవికుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదే విషయం పై జమ్మికుంట ఎంపీడీవో పద్మావతి కి, మండల విద్యాధికారి హేమలతకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను పల్లె రవికుమార్ కోరారు. ఎన్నికల పారదర్శకతపై సందేహాలు తలెత్తుతున్న నేపథ్యంలో అధికారుల స్పందన కోసం గ్రామస్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నూతన సర్పంచ్ శ్రీధర్ విజయోత్సవ ర్యాలీ ఘన స్వాగతం పలికిన విలసాగర్ గ్రామస్తులు

## భారీగా తరలివచ్చిన గ్రామస్తులు యువకులు



**జమ్మికుంట, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన గరిగంటి శ్రీధర్ కు శుక్రవారం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత గ్రామంలో భారీగా తరలివచ్చిన ప్రజల మధ్య విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి భారీగా ర్యాలీ చేయగా శ్రీధర్ కు గ్రామస్తుల మంగళ హారతులతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, తనపై అభిమానంతో ఆశీర్వదించి గెలిపించిన గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి ఇంటికి బిడ్డల సేవలు అందిస్తానని ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. గ్రామస్తులు తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చు కుంటానని ఈ విజయోత్సవ ర్యాలీ ద్వారా తమ అభిమానాన్ని చాటుకున్న నా సహచర మిత్రులు స్నేహితులు మా ఆడబిడ్డలు అన్నదమ్ములకు గ్రామ పెద్దలకు పేరుపేరునా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. నా గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతపూర్వకంగా ఉంటానని గ్రామ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామస్తులు అందరూ కూడా నా ఆత్మీయ బంధువులే అని పేర్కొన్నారు. ఏ రంగంలోనైనా గెలుపు ఓటములు సహజమని గెలిచిన వారు ఓడిన వారు అందరూ నా ఆత్మీయులేనని తప్పకుండా అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గం తో పాటు గ్రామస్తులు మహిళలు యువతీ యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు..



# ఎల్లారెడ్డిపేట సర్పంచ్ కి బాల్యమిత్ర ఫౌండేషన్ ఘన సన్మానం




**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి ) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజు అపూర్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వ బాల్య మిత్రులందరికీ నూతనంగా ఎన్నికైన బాల్యమిత్రుడు ఎలగందుల నరసింహులుకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం పాత బస్టాండు ఆవరణలో ఫౌండేషన్ అధ్యక్షులు శనిగారపు బాలరాజు, తోట వేణుగోపాల్ , మధు బాల్య మిత్రులు ఆధ్వర్యంలో శాలువాతో ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు .తమ చిన్ననాటి స్నేహితుడు ఎల్లారెడ్డిపేట సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు ./ప్రజల సేవలో ముందుండాలని తమ వంతు సహకారం అందిస్తామని అపూర్వ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్ర రమేష్ ,కోనేటి సాయిలు ఎలగందుల నరసయ్య ,అంతర్పుల దేవయ్య, పబ్బ శ్రీనివాస్ ,నగుబోతు రమేష్, నాగుల శేఖర్ గౌడ్, చింతకింది శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి మాటున ఎమ్మెల్యే అవినీతి దందాలు

## -ప్రశ్నిస్తే దాడులు -కమిషన్ల కోసమే పవర్ ప్లాంట్ ఏర్పాటు

## -బి ఆర్ ఎస్ నాయకులు హరీష్ రెడ్డి




**గోదావరిఖని , డిసెంబర్ 19(ప్రజా జ్యోతి):** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధి పేరుతో అవినీతి దందాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రశ్నించే వారిపై దాడులకు దిగడం,ప్రజా సమస్యలను పక్కన పెట్టి కమిషన్ల కోసమే నిర్ణయాలుతీసుకోవడంఎమ్మెల్యేపాలనకునిదర్శనమన్నారు.రామగుండం నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న పవర్ ప్లాంట్ పూర్తిగా కమిషన్ల కోసమేనని ఆరోపించారు.ఈ ప్లాంట్ వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఒరిగేదేమి లేదని,పైగా ఇలాంటి ఏర్పడితే ఇలాంటి ఏర్పడితే పర్యావరణం దెబ్బతింటుందని ప్రజలు రోగాల బారిన పడతారని పేర్కొన్నారు.ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా,పర్యావరణానికి హాని కలిగించే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.చెరువుల్లోబూడిదడంపింగ్‌వల్లమత్స్యకారులు,బెస్తలు,గౌడలు,గంగపుత్రులు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.ప్రజలుప్రశ్నిస్తేబెదిరింపులు,దాడులుజరుగుతున్నాయని,ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని హరీష్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఈ అంశంపై పోరాటం కొనసాగిస్తుందని హరీష్ రెడ్డి స్పష్టం చేశారు.సింగరేణి సంబంధించిన సి ఎస్ ఆర్ నిధులు పక్కదోవన పడుతున్నాయని గతంలో ప్రశ్నించిన రాజ్ ఠాకూర్ ఇప్పుడు ఫుట్బాల్ మ్యాచ్ కోసం సింగరేణి నిధులను ఎలా వినియోగిస్తారని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే కమిషన్ల దందాలు పక్కనపెట్టి ప్రజా సమస్యలు పరిష్కారం తోపాటు అభివృద్ధి చేయాలని హితవు పలికారు. విలేకరుల ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా,మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్,రవి నాయక్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి,కో ఆప్షన్ మెంబర్ తస్లిమా భాను,మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్ మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి,యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి,మేకల రామస్వామి,మడిశెట్టి రవీందర్,అల్లి గణేష్,బోట్ల పోషం,శ్రీ హరి,నడిపల్లి సాయి,ఎండీ.అత్తరుదిన్. రహమాన్,గొర్రె నర్సింగ్,యువరాజ్ నేత,ఉదయ్, శ్రీనివాస్ రావు, మోబిన్,కొండ సురేష్,పోయిలరవి,అనిల్,కదర్లశ్రీధర్,బండిరాజు,షరీఫ్,అంజయ్య,చందపాషాపాల్గొన్నారు.

# ఐటి ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా

**హైదరాబాద్,డిసెంబర్ 19:** రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓజీ) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కస్టమర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.